సంగం డెయిరీ అక్రమాలపై న్యాయ పోరాటం

- మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సంగం డెయిరీని ధూళిపాళ్ల నరేంద్ర అక్రమంగా తన గుప్పెట్లో పెట్టుకున్నారని, ఈ అంశంపై న్యాయ పోరాటం చేస్తామని పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు మ్యాక్స్ చట్టాన్ని తెచ్చి తన మనుషులకు అడ్డగోలుగా డెయిరీలను కట్టబెట్టారని తెలిపారు. చిత్తూరు డెయిరీని సర్వనాశనం చేశారని విమర్శించారు. సంగం, విశాఖ, కృష్ణా డెయిరీలను తన వారి చేతిలో పెట్టారన్నారు. 73 ఎకరాల సంగం డెయిరీకి చెందిన భూములపై రూ.150 కోట్ల అప్పులు తెచ్చుకున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను దోచుకునే టిడిపి నేతలు తమపై ఆరోపణలు చేయడమేంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో అమూల్ పేరు వింటే టిడిపికి నిద్ర పట్టటం లేదన్నారు.

శ్రీవారి వైకుంఠ దర్శన టికెట్లు 21 నిమిషాల్లో ఖాళీ

- రూ.6.75 కోట్ల ఆదాయం

ప్రజాశక్తి -తిరుమల

వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన టికెట్లను టిటిడి శుక్రవారం ఆన్‌లైన్‌లో పెట్టింది. కేవలం 21 నిమిషాల వ్యవధిలోనే టికెట్లు మొత్తం విక్రయం అయ్యాయి. డిసెంబర్ 23వ తేదీ నుండి జనవరి 1వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నట్లు టిటిడి ఇప్పటికే ప్రకటించింది. ఆ సమయంలో శ్రీవారి దర్శనం కోసం యాత్రికులకు ప్రత్యేకంగా 2.25 లక్షల రూ.300 దర్శన టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో పెట్టింది.. ఈ వైకుంఠ ద్వార దర్శన టికెట్లు డిసెంబరు 23 నుంచి జనవరి 1 వరకు వర్తించనుండగా.. రోజుకి 22,500 టికెట్ల చొప్పున మొత్తం 2.25 లక్షల టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. వైకుంఠ ద్వారా దర్శనం టికెట్ల విక్రయం ద్వారా టిటిడికి రూ. 6.75 కోట్లు ఆదాయం వచ్చింది.

శ్రీవారి అభిషేక సేవలో మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే

ప్రమాణస్వీకారోత్సవం అనంతరం కుటుంబ సమేతంగా తిరుమలకు వచ్చారు. గురువారం రాత్రి ప్రత్యేక విమానంలో తిరుపతికి చేరుకున్న ఆయన కుటుంబం రోడ్డు మార్గంలో తిరుమల చేరుకున్నారు. శుక్రవారం ఉదయం అభిషేక సేవలో శ్రీవారిని సందర్శించుకున్నారు. సిఎం షిండే వెంట మహారాష్ట్రకు చెందిన టిటిడి పాలక మండలి సభ్యులు సౌరభ్ భోరా, మిలింద్ నర్వేకర్ ఉన్నారు. శ్రీవారి దర్శనం అనంతరం షిండే తిరుమల నుంచి ముంబైకి తిరిగి వెళ్లారు.

ఫలించిన పేదల పోరాటం

- ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ హైకోర్టు ఆదేశం
- పెనుకొండలో నిర్మాణ పనులు చేపట్టిన బాధితులు

పునాదులకు గుంతలు తీసి పనులు ప్రారంభిస్తున్న వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-పెనుకొండ

ఇళ్ల పట్టాల కోసం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో పేదలు చేపట్టిన పోరాటం ఫలించింది. వారి న్యాయమైన సమస్యను హైకోర్టు గుర్తించింది. పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలంటూ రెవెన్యూ అధికారులను ఆదేశించింది. పెనుకొండలో ఇళ్ల లేని నిరుపేదలు స్థలాల కోసం గత ఆరు నెలలుగా సిపిఎం, వ్యకాసం ఆధ్వర్యంలో భూ స్వాధీన ఉద్యమం నిర్వహిస్తున్నారు. పెనుకొండ పట్టణ సమీపంలోని మడకశిర రోడ్డులో ఉన్న ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్నారు. అయితే రెవెన్యూ అధికారులు పోలీసుల సాయంతో గుడిసెలను నెల రోజుల క్రితం కూల్చివేశారు. అక్కడున్న పేదలను బలవంతంగా బయటకు గెంటేశారు. దీంతో, వారంతా సిపిఎం ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించారు. తమకు న్యాయం చేయాలంటూ అక్టోబర్ 15న వాజ్యం వేశారు. ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేదలకు అక్కడే పట్టాలు ఇవ్వాలని, ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చేంత వరకు వారిని అక్కడి నుంచి ఖాళీ చేయొచ్చొదని అక్టోబర్ 30న హైకోర్టు తీర్పు వెలువరించింది. హైకోర్టు తీర్పుపై పేదలు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఇళ్ల నిర్మాణాలకు పునాదులు తీసి పనులు చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20లోపు పెనుకొండలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేకుంటే 21న తామే పేదల పక్షాన నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, నారాయణ, పేదలు పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య డేవిడ్ అంత్యక్రియలు

- సిపిఎం నేతలు గఫూర్, వి.శ్రీనివాసరావు, బాబూరావు, కె.ఉమామహేశ్వరరావు నివాళి

ప్రజాశక్తి-విజయవాడ/అమరావతి బ్యూరో

మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర ప్రధాన కార్యదర్శి ఎం. డేవిడ్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య విజయవాడ సింగ్‌నగర్‌లోని వాంబేకాలనీ శ్మశానవాటికలో శుక్రవారం ముగిశాయి. సింగ్‌నగర్ లూనా సెంటర్ నుంచి బయలుదేరిన అంతిమయాత్ర వాంబేకాలనీ, గంగానమ్మగుడి సెంటర్, కృష్ణా హోటల్ సెంటర్, ఎక్సెఎల్‌ప్లాంట్, వాంబేకాలనీ, శ్మశాన వాటిక వరకు సాగింది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, కె సుబ్బరావమ్మ, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్‌కుమార్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు ముజఫర్ అహ్మద్, నర్సింహారావు, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె శ్రీదేవి, కోట కళ్యాణ్, బోయి సత్యబాబు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ముఖ్య అధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి రత్నావళి తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో ప్రజాశక్తి బ్యూరో చీఫ్ వి. సురేష్ తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాసరావు, తదితరులు

తీరని లోటు: వి. శ్రీనివాసరావు

మున్సిపల్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని కృషి చేసిన ఎం.డేవిడ్ మృతి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లో డేవిడ్ స్వగృహం వద్ద భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టు ఉద్యమంలో అంకితభావంతో పనిచేశారని, నాయకుడిగా ఉన్నా కార్మికులతో కలిసిపోయే అరుదైన మనస్తత్వం డేవిడ్‌దని కొనియాడారు. సామాన్య కార్మికులతో కలిసి పనిచేసిన నేత డేవిడ్ అని, ఆయన మృతి ఉద్యమానికి లోటని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వి.నాగేశ్వరరావు, సిహెచ్.నరసింగరావు తెలిపారు. అలుపెరుగని పోరాట యోధుడని ఎపిఆర్‌పిఎ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.శాస్త్రి తెలిపారు. మున్సిపల్ ఉద్యోగులతోపాటు దళితుల సమస్యలపైనా పోరాడారని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి పేర్కొన్నారు. అంకితభావంతో తొలి నుంచి మున్సిపల్ రంగంలో పనిచేశారని అమరావతి రాజధాని పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి తెలిపారు.

15 నుంచి కాఫీ గింజలు కొనుగోలు

పూలింగ్ ఏజెంట్ల ద్వారా గ్రామాల్లోనే సేకరణ : జిసిసి ఎమ్‌డి

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

ఈ నెల 15 నుంచి కాఫీ గింజల కొనుగోలును ప్రారంభించనున్నట్లు గిరిజన సహకార సంస్థ (జిసిసి) ప్రకటించింది. కిలో పార్చుమెంట్ కాఫీ గింజలకు రూ.280, కిలో చెర్రీ గింజలకు రూ.145, కిలో రొబస్తా రకానికి రూ.70 ధరను ప్రకటించింది. జిసిసి ఎమ్‌డి జి.సురేష్‌కుమార్ ప్రజాశక్తితో మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలకు వెళ్లి రైతులకు జిసిసి ధర చెప్పి, కొనుగోలు చేసేలా పూలింగ్ ఏజెంట్లను నియమించనున్నామని తెలిపారు. గిరిజన రైతులు మార్కెట్‌కు తేవాల్సిన పనిలేకుండా గ్రామాల్లోనే కాఫీ గింజలను కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల

ఖాతాలో డబ్బులు జమ చేస్తామని చెప్పారు. ప్రయివేటు వ్యాపారులు కిలో పార్చుమెంట్ కాఫీ గింజలకు రూ.180 నుంచి రూ.200, చెర్రీకి రూ.120 నుంచి 130, రొబస్తాకు రూ.50 చెల్లిస్తున్నారన్నారు. గతేడాది రూ.20 కోట్ల విలువైన 996 మెట్రిక్ టన్నుల కాఫీ గింజలను కొనుగోలు చేశామని, ఈ ఏడాది వెయ్యి మెట్రిక్ టన్నులకుపైగా కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

చంద్రబాబు బెయిల్ కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 15కు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ఈ నెల 22కు వాయిదా వేయాలని సిఐడి వినతిని తోసిపుచ్చింది. తదుపరి విచారణ సమయంలో వాదనలు వినిపించాల్సిందేనని సిఐడిని జస్టిస్ టి మల్లికార్జునరావు తేల్చి చెప్పారు. ఇదే కేసులో అనారోగ్య కారణాలతో చంద్రబాబుకు హైకోర్టు నాలుగు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలనే పిటిషన్‌ను శుక్రవారం మరోసారి విచారణకు వచ్చింది.

ఫైబర్‌నెట్‌లో కొత్త సినిమా 'ఓటు'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఓటు అనే కొత్త సినిమాను థియేటర్లలో కాకుండా సినిమా నిర్మాణ సంస్థలు నేరుగా ఎపి ఫైబర్‌నెట్‌లో విడుదల చేస్తున్నాయని, ఫైబర్‌నెట్ సబ్‌స్క్రైబరులంతా ఓటు సినిమా కోసం రూ.39తో రీఛార్జ్ చేసుకుంటే సినిమా రిలీజ్ రోజే మొదటి సినిమా చూడొచ్చని ఎపి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ గౌతమ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలో ఎపి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన ఓటు హీరో శౌర్య నిర్మాత రామకృష్ణతో కలిసి సినిమా పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫైబర్‌నెట్ సబ్‌స్క్రైబర్లంతా దీపావళి కానుకగా ఈ సినిమాను తక్కువ ధరకే కుటుంబమంతా చూడొచ్చని తెలిపారు.

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నాశాలై, సైదాపేట్, చెన్నై-600015
మరియు దాని ఒక బ్రాంచి: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/1ఎ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008. www.hindujahousingfinanace.com
సిఐఎన్: యు65922టిఎన్2015పిఎల్‌సి010093, www.hindujahousingfinanace.com

డిమాండ్ నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులైన మీరు హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి మీ స్థిరాస్తులను తాకట్టుపెట్టుట ద్వారా గృహరుణాలు/ఆస్తి పై రుణాలు పొందియున్నారు. తిరిగి చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందారు; మీ రుణాలు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. బకాయిలను రికవరీచేయుట కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్& ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు మీ గతంలో తెలిసిన చిరునామాలకు జారీచేశారు, కాని అవి బట్వాడా కాకుండానే వెనుదిరిగినవి. అందుకుగాను ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం విషయాన్ని ఇందు ప్రచురిస్తున్నాము. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీస్, బకాయి మొత్తాలు, పంపిన డిమాండ్ నోటీసులు వివరాలు సెక్షన్ 13(2) క్రింద మరియు క్లెయించేయాల్సిన మొత్తాలు ఇందు దిగువ ఇవ్వబడినవి.

క్ర.సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/ఎల్‌ఎఎన్/లోన్ మొత్తం/బ్రాంచి పేరు	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసుస తేది& బకాయి మొత్తాలు
1	1. శ్రీ అనిల్ కుమార్ తాడివలస, తండ్రి తాడివలస వెంకట రమణ, (రుణగ్రహీత) 2. శ్రీ పద్మావతి తాడివలస (సహ-రుణగ్రహీత), ఎల్‌ఎఎన్ నం.ఎపి/విదబ్యుడి/టెంన్జ్/ఎ000000379 & సిట/సిపిసి/సిపిఓ/ఎఫ్/ఎ000000661. రూ.34,50,000/- + రూ.2,80,000/- = రూ.37,30,000/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ముప్పై వేలు మాత్రమే) నివాసం: డిఆర్ నం.: 5-77/2, సాయినగర్, దెందులూరు మండలం, సోమవరపాడు, ప.గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534450.	30-06-2023.	14.09.2023 & 24.08.2023 న వడ్డీతోపాటు రూ. **37,09,185/-** (రూపాయలు ముప్పై ఏడు లక్షల తొమ్మిది వేల నూటా ఎనభై ఐదు మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: ప.గోదావరి జిల్లా, ఎస్‌ఆర్‌ఓ ఏలూరు పరిధిల్లో 175చ.గ.లు లేదా 146.322చ.మీ.ల విస్తీర్ణంతో ప.గోదావరి జిల్లా, ఎస్.ఆర్.ఓ.ఏలూరు పరిధిల్లో దెందులూరు మండలం, సోమవరప్పాడు గ్రామం& గ్రామపంచాయతి, ప్లాట్ నం.10, ఆర్.ఎస్.నం.42/9 వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం సరిహద్దులు: తూర్పు: జి. రవి కుమార్ ఆస్తి ప్లాట్ నం.21, దక్షిణం: కె. రామ్‌బాబు ఆస్తి ప్లాట్ నం.11, పడమర: 30అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: సిహెచ్. లక్ష్మణ గుప్త ఆస్తి ప్లాట్ నం.9.		

పై రుణగ్రహీతలు, సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీచేయి తేదీ నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం పై పేర్కొన్న తేదీన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీచేయు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 11.11.2023, ప్రదేశం: ప. గోదావరి జిల్లా, ఏ.పి. — సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ICICI Home Finance

కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచి ఆఫీసు: ఉత్తరం వైపు, 1వ అంతస్తు, ప్లాట్ నం.ఎ-36, 2వ బ్లాక్, 76-1-4; లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం, ఏ.పి.-533103.

(రూల్ 8(6)కు నియమాలను చూడండి)

స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఇందు దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినది, దానిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకోబడినది.** మరియు దానిని ఇందు దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

క్ర.సం	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధ వారసుల పేరు, రుణ ఖాతా నం.	ఏవేని తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అసెట్ వివరాలు	బకాయి మొత్తాలు	రిజర్వు ధర / ధరావత్తు	ఆస్తి పరిశీలన తేదీ& సమయం	వేలం తేదీ& సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	కె. వెంకట రావు (రుణగ్రహీత), లావేటి భారతి (సహ-రుణగ్రహీత), లోన్ అకౌంట్ నం. ఎల్‌హెచ్‌ఆర్‌జె2000012945 89.	డోర్ నం.21-1-37/2 దగ్గర, తుమలప సాంభశివ రావుపేట, 5వ స్ట్రీట్, రాజమండ్రి మున్సిపల్, రాజమండ్రి-533103.	Rs. 2,31,680/- October 30, 2023	Rs. 29, 60,000/- / Rs. 2,96,000/-	December 04, 2023 11:00 AM 03:00 PM	December 19, 2023 02:00 PM 03:00 PM

మా వేలం ఏజెన్సీ **గ్లోబ్ టెక్** యొక్క వెబ్‌సైట్ (**URL Link-/https://BestAuctionDeal.com**) పై ఆన్‌లైన్ వేలం నిర్వహించబడుతుంది. **18 డిసెంబర్, 2023 సా.5.00గం.ల వరకు** తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించవలసిందిగా తాకట్టుదారులకు నోటీసు ఇవ్వబడుచున్నది, విఫలంచెందిన ఏదైతే, ఈ సెక్యూర్డ్ అసెట్స్‌ను పై షెడ్యూలు ప్రకారం విక్రయించబడుతుంది.
ఆసక్తిగల బిడ్డరుదారులు **18 డిసెంబర్, 2023న సా.04:00గం.లు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఉత్తరం వైపు, 1వ అంతస్తు, ప్లాట్ నం.ఎ-36, 2వ బ్లాక్, 76-1-4; లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం, ఏ.పి.-533103.** వద్ద (కాలం ఇ ని చూడండి) ధరావత్తు (ఇఎండి)/ఆర్‌టిజివిస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)ని దాఖలుచేయవలెను. ఆసక్తిగల బిడ్డరుదారులు సంతకంచేసిన రిజిస్ట్రేషన్ ఫారం & బిడ్ నియమాలు& నిబంధనల కాపీని **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఉత్తరం వైపు, 1వ అంతస్తు, ప్లాట్ నం.ఎ-36, 2వ బ్లాక్, 76-1-4; లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం, ఏ.పి.-533103.** వద్ద **18 డిసెంబర్, 2023న లేదా ముందుగా సా.05.00గం.లకు ముందు** దాఖలుచేయవచ్చును. ధరావత్తు డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ ను **రాజమండ్రి** వద్ద చెల్లుబడునట్లుగా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-వేలం"** పేరున నేషనలైజ్డ్/షెడ్యూల్డ్ బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్ట (డిడిని డిపాజిట్‌చేయవలెను.
పరిశీలన, వేలం యొక్క నియమాలు& నిబంధనలు లేదా టెండర్ల దాఖలుచేయుటకు సంబంధించిన ఏవేని తదుపరి సందేహాల కొరకు, దయచేసి సంప్రదించండి: **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను 022-69974300** పై లేదా మా **సేల్స్& మార్కెటింగ్ పార్టనర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్.**
ఏవేని తదుపరి కారణాలు చూపకుండానే ఏవేని లేదా అన్ని బిడ్స్‌ను తిరస్కరించు అధికారాలను అధీకృత అధికారి అధికారాలు కలిగియుంటారు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి దర్శించండి: **https://www.icicihfc.com/**

తేది: నవంబర్ 11, 2023 — అధీకృత అధికారి
ప్రదేశం: రాజమండ్రి — ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పరేల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4ఏ/1, 5వ అంతస్తు, అర్‌కే గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యూజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" 28-11-2023న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి.
ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయులలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని **ఇ-వేలం** ద్వారా **సదరు 28-11-2023న మ.2.00గం.లకు** విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా:**టాటాక్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,** డోర్ నెం.54- 15/4ఏ/1, 5వ అంతస్తు, అర్‌కే గల్లెరియా, (శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యూజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద విక్రయించబడుతుంది. **ఇ-వేలం**లో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ (డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **25-11-2023న సా.5.00గం.ల వరకు** లేదా ముందుగా **టిసిహెచ్‌ఎఫ్‌ఎల్** యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.
సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర.సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
10.	9815448	**(శ్రీ ఆదిమూలం లక్ష్మినాథ్ (రుణగ్రహీత), శ్రీమతి సరితమాధురి ఆదిమూలం (సహ-రుణగ్రహీత)**	**Rs.12,59,624/- & 18.08.2021**	**రూ.5,99,000/-** (రూపాయలు ఐదులక్షల తొంభైతొమ్మిది వేలు మాత్రమే)	**రూ.59,900/-** (రూపాయలు యాభైతొమ్మిది వేల తొమ్మిది వందలుమాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: తూర్పు గోదావరి జిల్లా, పెద్దపురం సబ్-రిజిస్ట్రీ, రంగంపేట్‌మండలం, వాడిసలేరు గ్రామపంచాయతీ, వాడిసలేరు రెవెన్యూ గ్రామం జిరోయిటి ఆర్.ఎస్.నెం.లు 174/4, 180/9బి, 768/2, 770/2, 771, 772, 773/1, 773/2